ప్రజాశక్తి
బుధవారం 26 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సిఎంకు ఎమ్మెల్యే ద్వారా ఇసుక మాఫియా నుండి

ప్రతినెలా రూ.20 కోట్ల ముడుపులు

అమరావతి సభలో నిప్పులు చెరిగిన చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి– గుంటూరు జిల్లాప్రతినిధి/అమరావతి

అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఇసుక మాఫియా నుంచి ఎమ్మెల్యే శంకర్రావు నెలకు రూ.20 కోట్లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లిస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. తనపై యర్రగొండపాలెంలో ఏకంగా మంత్రే రౌడీయిజం చేయడం ప్రభుత్వ కుట్ర కాదా? అని ప్రశ్నించారు. మీరు రౌడీయిజం చేస్తే మనం పారిపోవాలా.. అని నిలదీశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతిలో మంగళవారం రాత్రి జరిగిన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుద దందా అంతా ఎమ్మెల్యే ద్వారా నడుస్తోందని, కృష్ణానదిలో రోడ్డు వేసి మరీ ఇసుక దోపిడీ చేస్తున్నారని అన్నారు మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్‌లో పేమెంట్ ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రేషన్ బండి వెనుక బండి పెట్టి బియ్యాన్ని సేకరించి అక్రమంగా

▶ 2లో

బిజెపిని గద్దె దించేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకమవ్వాలి

ప్రచారభేరి బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ నాయకులు

4 లో

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాకేష్

ప్రజాశక్తి-నరసరావుపేట

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నరసరావుపేటకు చెందిన గుండాల రాకేష్‌ను నియమించడం జరిగింది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్. కత్తిమండ ప్రతాప్ నుంచి దీనికి సంబంధించిన నియామక ఉత్తర్వులు గుండాల రాకేష్ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా గుండాల రాకేష్ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎంపిక చేసిన ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్.కత్తిమండ ప్రతాప్‌కు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరి భూషణం, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.గుండాల రాకేష్‌ను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పట్టణస్తులు పలువురు అభినందించారు.

పంట కాలువలను మురికి కాలువలుగా మార్చొద్దు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణం, రూరల్ ప్రాంతాల్లో పంట కాలువలను మురికి కాలువలుగా మార్చి కలుషితం చేయొద్దని స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి జోనల్ కార్యాలయంలో నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తాగునీరు, నగర ప్రజల భద్రత విషయంలో రాజీ పడబోమని చెప్పారు. పట్టణంలో పెద్దఎత్తున సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. తాడేపల్లి పట్టణ ప్రజలకు కృష్ణానది నుంచి సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ప్రస్తుతం తాడేపల్లిలో ఉన్న పైప్‌లైన్ వివరాలు అందజేయడంతో పాటు నూతన పైప్‌లైన్ నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్‌కు సంబంధించి సుమారు 4 వేల ఎకరాలకు సాగునీరందిస్తున్న కాలవను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరముందని చెప్పారు. అయితే ఈ కాలువ ఇప్పటికే దుర్వాసన వెదజల్లడంతో కాలువ పక్కన నివాసం ఉంటున్న ప్రజలు దుర్గంధంతో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. 1200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న అరవింద హైస్కూల్ పక్కనే మురుగుకాలువ దుర్గంధం భరించలేక ఇటీవల విద్యార్థులతో నిరసన ప్రదర్శన చేయడానికి ప్రయత్నించారు. సిఎంకు ఉత్తరాల ద్వారా రాయభారం పంపడానికి నిర్ణయించారు. దీనిపై అధికారులు హామినిచ్చారు. అయితే స్పష్టమైన విధానం ఎమ్మెల్యే ఆర్‌కె ప్రకటిస్తారని ఎదురు చూసిన వారికి నిరాశే ఎదురైంది. మురుగు పోయే దారి లేక అపార్టుమెంట్ల వ్యర్థాలు ఈ కాలువలోకి వదులుతున్నారు. దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటే సంతోషించే వారమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ హరిప్రసాద్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- తెనాలి: వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక చిట్టి ఆంజనేయ స్వామి గుడి సమీపంలో బాటసారులకు చలివేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మాలపాటి హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, సంఘాల కో-ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, టి.సుబ్బారావు, సివి రమణ, కొల్లా గురునాథ గుప్తా, కె. రఘునాథ గుప్తా, సాయి, పి. శ్రీనివాసరావు, షేక్ మీరావాలి, కె. శ్రీనివాస్, ఎం. వంశీ, ఎంఎస్ఆర్ గుప్తా, కె నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రతినెలా రూ.20 కోట్ల ముడుపులు

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో టిడిపి రోడ్‌షో

తరలిస్తున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలోనే దళితులకు ఎంతో గుర్తింపు ఇచ్చామని, ప్రతిభా భారతి, బాలయోగి వంటి నాయకులను ఉన్నతమైన స్థానాల్లో కూర్చోబెట్టామని, అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ నియమించామని అన్నారు. దళితులు, ముస్లిములు ఇతర సామాజిక తరగతులకు టిడిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. విదేశీ విద్యా దీవెన పథకానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టుకున్నారని, జగన్ దళిత ద్రోహి అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తేనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం తన జీవితాశయమని, సంపద సృష్టితో పాటు ఆ సంపదను పేదలకు చేర్చడం ఎంతో ముఖ్యమని అన్నారు. నాగార్జున సాగర్ కాల్వల ఆధునికీకరణ పనులను ప్రభుత్వం చేయించలేదని విమర్శించారు. గోదావరి నీళ్ల పెన్నాకు తీసుకుపోవాలని ఈ ప్రాంతంలో పనులకు టిడిపి హయాంలో శంకుస్థాపన చేశామని, టెండర్లు పిలిచామని, ఆ పనులనూ ఈ ప్రభుత్వం ఆపేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, పత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, తెనాలి శ్రావణ్‌కుమార్, నాయకులు బ్రహ్మారెడ్డి, కోవెలమూడి రవీంద్ర, నశీర్ అహ్మద్ పాల్గొన్నారు

పల్నాడు అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

ప్రజాశక్తి-నరసరావుపేట...

పల్నాడు జిల్లా అబివృద్ధికి భారతీయ వైద్య మండలి సహకారం అందించడం పట్ల జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అభినందించారు. కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో భారతీయ వైద్య మండలి సెక్రటరీ డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, డాక్టర్ మధుసూదన్‌లు మంగళవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటిని మర్యాద పూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో భారతీయ వైద్య మండలి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. కలెక్టరేట్ పరిసరాలలో సభలు సమావేశాలు నిర్వహించుకునేందుకు భారతీయ వైద్యమ మండలి సహకారంతో స్వచ్ఛందంగా సమావేశ మందిరం నిర్మించి ఇస్తామన్నారు. సుమారు 250 మందితో సమావేశం జరుపుకునేందుకు వీలుగా అన్ని వసతులతో భవన నిర్మాణం పూర్తి చేసి అందించేందుకు

జిల్లా కలెక్టర్ ను సన్మానించి మొక్క అందజేస్తున్న డాక్టర్ కడియాల

కృషి చేస్తామని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. కలెక్టరేట్‌లో సమావేశ మందిరాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చిన భారతీయ వైద్య మండలి కమిటీ డాక్టర్లను జిల్లా కలెక్టర్ అభినందించారు. అచ్చంపేట, పిడుగురాళ్ల, చిలకలూరిపేట, వినుకొండ తదితర మండలాలకు చెందిన భారతీయ వైద్య మండలి సభ్యులను సమన్వయ పరచుకొని పల్నాడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిణి డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

రూ.60 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు

ప్రజాశక్తి -మంగళగిరి

రూ.60కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇప్పటికే నాలుగు సబ్ స్టేషన్ల ద్వారా ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని టిడ్కో సముదాయం, రత్నాల చెరువు కాలనీలో సుమారు రూ.15 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీ సీపీడీసీఎల్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ పద్మా జనార్ధన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించతలపెట్టిన ఇండోర్, సెమీ ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లను జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసువస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఏపీ సీపీడీసీఎల్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ పద్మా జనార్ధన్ రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ యు. శారదా దేవి, డీఈ కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఈఈ విజయ్ కుమార్ తో పాటు పలువురు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలిన

మంగళగిరి రూరల్ :తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో పద్మశాలి శ్మశాన వాటిక అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, ఆత్మకూరు గ్రామస్తులు మరియు పద్మశాలియ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే మంగళవారం పరిశీలించారు. సుమారు రూ.32 లక్షల పైబడి నిధులతో ఈ శ్మశాన వాటికలో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పద్మశాలి ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే స్మశాన వాటిక నిర్మాణ పనులను పరిశీలించారు.

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

యూత్‌ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు ప్రజలకు సక్రమంగా అందించేలా సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం అడవితక్కెళ్ళపాడులో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన భవనాలు, 179వ వార్డు సచివాలయాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు, వాలంటీర్లు సమయపాలన పాటిస్తూ, ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాలని, పాఠశాలల విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా చూడాలని, ఇంకా సిబ్బంది విధులకు సంబంధించి పలు సూచనలు చేశారు. తొలుత ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మిం చిన యూత్ ట్రైనింగ్ సెంటరు, గిరిజన భవన్, ఏటీడబ్ల్యూఓ కార్యాలయ భవనాలను పరిశీలించారు. సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, ఇన్ చార్జి జిల్లా ట్రైబల్ అధికారి, మధుసూద నరావు, శ్రీశైలం డివిజన్ ఐటీడీఏ ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు లత, తహశీల్దారు సాంబశివరావు పాల్గొన్నారు.

నేడు రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు వడ్డేశ్వరం బైపాస్‌లోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్న శివశంకరరావు, కే అజయ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతాంగ సమస్యలపై జరుగు ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య హాజరవుతారని, రైతు సంఘం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు సంఘం కార్యకర్తలు ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని తెలిపారు

నూతన ఆవిష్కరణలను వివరిస్తున్న మహిళా ఆవిష్కర్తలు

కెఎల్‌యులో మహిళా ఐడియాథాన్

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ అధ్వర్యంలో కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ కమ్యూనిటీ మహిళా సెంట్రిక్ ఐడియాథాన్‌ను కేంద్ర గ్రంథాలయ భవనంలో నిర్వహించినట్లు ఎసిఐసి సిఇఒ అలోక్ గోవిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం మద్దతుతో ఈ సిఐసి కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ అధ్వర్యంలో కమ్యూనిటీ సెంట్రిక్ రెండో దశ మహిళా సెంట్రిక్ ఐడియాథాన్‌ను నిర్వహించినట్లు పేర్కొన్నారు . ఫౌండేషన్ సిఇఒ అలోక్ గోవిల్ మాట్లాడుతూ ఇంక్యుబేషన్ సెంటర్‌లు అంటే ఏమిటి ..వాటి ప్రాముఖ్యతలు ఎలా ఉంటాయి అనే విషయాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాలకు చెందిన మహిళా ఆవిష్కర్తలకు నూతన ఆవిష్కరణలను గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. స్టార్టప్‌ల పర్యావరణ వ్యవస్థ నుండి చాలా మంది అతిథులు, వివిధ ప్రాంతాల నుండి వందకు పైగా మహిళా ఆవిష్కర్తలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన , వ్యాపార నిపుణుడు రమణకాంత్, పరిశోధన ,బిజినెస్ నిపుణులు, స్టార్టప్ నిపుణులు రోహన్ ఆండే, డిజైన్ నిపుణులు శివ ప్రసాద్, స్టార్టప్, వ్యాపార, పరిశోధనా నిపుణురాలు శ్రుతి భార్గవ, వ్యాపార నిపుణురాలు మాటేటి అశ్వినిలు న్యాయనిర్ణేతలుగా పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

ఇళ్ల స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవ తారకనగర్ పరిధిలో పేదలకు కేటాయించిన పేదల ఇళ్ల స్థలాలను తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మంగళవారం పరిశీలించారు. సర్వే నెంబరు 774లోని అసైన్డ్ భూములను, నవులూరులో పేదలకు కేటాయించిన స్థలాలను సందర్శించారు. ఆయా భూములు గురించి రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జీవి.రామ్ ప్రసాద్, మండల సర్వేయర్ నాయక్, వీఆర్వో ఆయుబ్ పాల్గొన్నారు

'వైసిపిపై దుష్ప్రచారం సిగ్గుచేటు'

ప్రజాశక్తి-తాడేపల్లి: వాస్తవాలను వక్రీకరించి వైసిపిపై టిడిపి దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్‌కుమార్ విమర్శించారు. మంగళవారం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాల మధ్య విభేదాలు సృష్టించడానికి టిడిపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఎస్‌సి కార్పొరేషన్ దళితులకు అందాల్సిన పథకాలు రద్దు చేశారని అసత్య ప్రచారాలు మానుకోవాలని చెప్పారు. వైసిపి ఎస్‌సి విభాగం రాష్ట్ర నాయకులు సిహెచ్.కిరణ్, బి.గవాస్కర్,మార్క్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంలో మంటలు

ఒళ్లు కాలి ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రంలోని అగస్టిన్ పాఠశాల సమీపంలో ద్వీచక్ర వాహనంలో మంటలు ఎగసిపడి వ్యక్తి మంటల్లో కాలిపోయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రంథసిరి గ్రామానికి చెందిన బాల వెంకటేశ్వర్లు చంద్రబాబు రోడ్‌షోకు వచ్చి అనంతరం సభ ప్రాంగణంలోకి వెళ్లే క్రమంలో ప్రమాదానికి గురై ఒళ్ళు మొత్తం పూర్తిగా కాలిపోయింది. వడ్లమూడి హాస్పటల్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రథమ చికిత్స అందించి జిజిహెచ్‌కి రిఫర్ చేశారు. సంఘటన స్థలానికి సిఐ వీరాస్వామి చేరుకొని క్షతగాత్రుడను 108 సాయంతో జీజి హెచ్‌కు తరలించుచుండగా మార్గంమధ్యలో చనిపోయారని108 సిబ్బంది తెలిపారు.

జిల్లా న్యాయవ్యవస్థలో నిత్యం కొత్త పాఠాలే ..

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాష్ట్రంలోనే గుంటూరు జిల్లా న్యాయవ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని, సుప్రీం కోర్టు వరకూ వివిధ హోదాలలో జిల్లాకు చెందిన వారు ఉండటం ప్రశంసనీయమని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారథి పేర్కొన్నారు. గుంటూరు కోర్టుల నుండి బదిలీపై వెళుతున్న పలువురు న్యాయమూర్తులను గుంటూరు బార్ అసోసియేషన్ మంగళవారం ఘనంగా సత్కరించింది. బార్ అధ్యక్షులు కెవికె సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి మాట్లాడుతూ జిల్లా నుండి విభిన్నమైన కేసులు వస్తుంటాయని, తద్వారా న్యాయవాదులు, న్యాయమూర్తులు కొత్తపాఠాలు నేర్చుకుంటారన్నారు. బదిలీపై వెళుతున్న 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రామ్‌గోపాల్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రెటరీ కె.రత్నకుమార్, సబ్‌కోర్టు జడ్జిలు డి.విజయసారధిరాజు, ఎం.వెంకట శేషమ్మ, ఎ.సునీతరాణి మాట్లాడారు. అనంతరం వారిని దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.వంశీకృష్ణ, షేక్.నైనా, జి.విజయ రాజకుమార్, మహిళా కార్యదర్శి ఎం.స్వాతి, కార్యవర్గ సభ్యులు, యం.ఆదిలక్ష్మి, జి.అనురాధ, పి.రాజేష్, ఆర్.శ్రీనివాసరావు, జి.శ్రీలక్ష్మి, పి. నంద, పి.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు చెరుకూరి సత్యనారాయణ, వై.కోటేశ్వరరావు, జి.శాంతకుమార్, ఎ. ప్రసాద్ పాల్గొన్నారు.

జడ్జి కె.రత్నకుమార్ కుటుంబసభ్యులను సత్కరిస్తున్న న్యాయవాదులు

జడ్జి రత్నకుమార్‌కు ఘన వీడ్కోలు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జిగా పని చేసిన కె.రత్నకుమార్ విశాఖపట్నం 6వ అదనపు సివిల్ జడ్జిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో మంగళవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, డిఫెన్స్ కౌన్సిలర్లు తనకు ఎంతో సహకరించారని గుర్తు చేసుకున్నారు. వారి సహకారం వల్లే సామాన్యుల కోసం ఎక్కువ కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం కలిగిందని చెప్పారు. కార్యాక్రమంలో న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ సుబ్బారావు, సిబ్బంది, ప్యానల్ న్యాయవాది కట్టా కాళిదాసు, డిఫెన్స్ కౌన్సిలర్లు జీవరత్నం, ఇల్లా మధుబాబు, పారాలీగల్ వాలంటీర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు

వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

9 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -తెనాలి

రూరల్ గ్రామం కొలకలూరు శివారులో పేకాట శిబిరంపై మంగళవారం ఎస్‌ఈబి, పోలీస్ అధికారులు దాడి చేశారు. శిబిరంలో పేకాడుతున్న 9 మందిని జూదరులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 30,900 నగదును స్వాధీనం చేసుకుని, సెల్ఫోన్లను సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేశామని, కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

చిరు వ్యాపారులకు చెక్కబల్ల బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలోని 31,3,29 వార్డులకు చెందిన చిరు వ్యాపారులు ఎం శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ ఖాదర్, వి రామకృష్ణలకు చెక్క బల్ల బండ్లను, ఇస్త్రీ బండిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళవారం పాత బస్టాండ్ సెంటర్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దామర్ల రాజు, షేక్ రియాజ్, పి లక్ష్మణరావు, కే అంకమ్మరావు, పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-తాడేపల్లి: విశాఖపట్నానికి చెందిన వివాహిత ఎ.భాను తన మూడు నెలల పసి పాపతో కలిసి మంగళవారం కృష్ణానదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బ్యారేజీ వద్ద అవుట్‌పోస్టులో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు బ్యారేజీ మీద అనుమానాస్పందగా తిరుగుతున్న ఆమెను గమనించి తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సిఐ శేషగిరిరావు ముందు హాజరుపరిచారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుపతికి చెందిన ఎ.వేణుగోపాలనాయుడుకు సంవత్సన్నర క్రితం విశాఖపట్నంకు చెందిన భానుతో వివాహమైంది. వీరికి మూడు నెలల పాప ఉంది. పాప పుట్టి మూడు నెలలైనా భర్త ఒక్కసారి కూడా చూడటానికి రాలేదు. ఫోన్ చేస్తే ఫోన్ నెంబరు బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు భర్త వైపు బంధువుల నుంచి కూడా స్పందన కరువైంది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన భాను ఆదివారం ఇంటి నుంచి బయటకు వచ్చింది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ పైనుంచి మంగళవారం దూకి ఆత్మహత్యకు పాల్పడగా పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. కొత్తవలస పోలీస్‌స్టేషన్‌లో భాను తల్లిదండ్రులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీంతో సిఐ శేషగిరిరావు బాధితురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,22,359
మిర్చి ఎగుమతి :	1,18,616
మిర్చి నిల్వ :	85,389

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9500 - 22000
నెం.5	14000 - 21000
273	13000 - 19000
341	10000 - 23000
4884	13000 - 19500
సూపర్ -10	13000 - 18500
నాన్ ఎసి	
తేజ	13000 - 18500
బడిగి	9000 - 25000
దేవనూరుడీలక్స్	10000-20000
తాలుకాయలు	6000 - 13500

పాస్‌పోర్టు పోయినది

నల్లపనేని సాయిమనోజ్ తండ్రి: నల్లపనేని రవి, R/o ప్లాట్ నెం. 101, కె.వి.ఎన్‌క్లేవ్, వికాస్‌నగర్ 1వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. అను నా యొక్క **L9557184** నెంబర్ గల పాస్‌పోర్టు పోయినది. ది.20-03-2023వ తేదీన వికాస్ నగర్ నుండి గుంటూరు బస్టాండ్‌కు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాస్ పోర్టు పోయినది. ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. కావున నా పాస్ పోర్టు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు గానీ, చిరునామాకు తెలియజేయగలరని కోరుచున్నాను.

నల్లపనేని సాయిమనోజ్, S/o నల్లపనేని రవి,
R/o ఫ్లాట్ నెం.101, కె.వి.ఎన్‌క్లేవ్,
వికాస్‌నగర్ 1వ లైన్, గుంటూరు.
ఫోన్ : 9701848034.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరుజిల్లా, తెనాలి పట్టణం, నందులపేటకు చెందిన డోర్ నెం. 3-16-59 నివాసం వుంటున్న దేవినేని పాములు కుమారుడు దేవినేని సతీష్ ఏప్రిల్ 20, 2023వ తేదీన బ్యాంక్ లావాదేవీల నిమిత్తం రైలులో తెనాలి నుండి చీరాల వెళ్లి తిరిగి వస్తుండగా ఒరిజినల్ దస్తావేజుల నెంబర్ 4868/2014, 4867/2014, 4866/2014, 4865/2014, 4864/2014, 1788/2012, 1786/2012 లు వున్న బ్యాగ్ జారిపోయినది. పై దస్తావేజులు కలిగిన బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

ఇట్లు
కోగంటి శివశంకరరావు,
న్యాయవాది, మారీస్‌పేట,
తెనాలి. ఫోన్ : 9440261117

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో.....
Creditor I.P 12/2021.

Between:-
రాచమడుగు లక్ష్మీనారాయణ .. పిటిషనర్/ క్రెడిటర్.
ఎదిరి...
కొత్త మాసు రామకృష్ణ శ్రీనివాసరావు
.. ఇంకనూ ఇద్దరు ... రెస్పాండెంట్స్.
To,
R2) కేశన స్మారక సమితి, Reg.No. 7/994, Rep. by it's Vice President కొత్త వెంకట రామకృష్ణ, డోర్ నెం.5-9-35, రజకవాడ, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.

పై నెంబర్ Creditor I.P మీలో రెండవ వారికి నోటీసు ఆర్డరు అయి ఉన్నది. గతంలో సదరు అడ్రస్‌లో సమన్లు గోడకు అంటించినప్పటికీ మీరు బుద్ధిపూర్వకంగా కోర్టు సమన్లు నిరాకరిస్తూ కాలయాపన చేయుచున్నారని శ్రీ కోర్టు వారు ఈ నోటీసు ద్వారా సదరు రెండవ రెస్పాండెంట్ పై ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ఆర్డర్ చేయడం జరిగింది. ది. 3-05-2023 కు వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు పై కేసులో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా కానీ మీ న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరాలు తెలుపుకొనవలెను. లేనిచో ఈ ధావాను మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు.
దాసరి ఉదయ శ్రీ,
న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ప్రకటన

గుంటూరుజిల్లా, పొన్నూరు మండలం, ఉప్పరపాలెం శివారు సీతారామపురం గ్రామం రావిపాటి పద్మావతి భర్త : వెంకయ్యకు చెందిన ఉప్పరపాలెం గ్రామ సర్వే నెం. 394-1,2,3, 395, 396-3లో గల య.2.06 సెంట్ల మాగాణి భూమికి సంబంధించిన ఖాతా నెంబర్ 805 రు గల పట్టాదారు పాసుపుస్తకం భూమి యాజమాన్య హక్కుపత్రంను తీసుకొని ఏప్రిల్ 22, 2023న తమ ఇంటి నుండి గ్రామంలోని ఆర్.బి.కె. కేంద్రానికి వెళుచుండగా మార్గమధ్యలో జారిపోయాయి. వెనుతిరిగి ఎంత వెదికినా దొరకలేదు. పై పుస్తకాలు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
రావిపాటి పద్మావతి,
సెల్ నెం. 91608 99999

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
I.A. NO:17/2020, I.A. NO:18/2020 & I.A. NO:19/2020 IN O.S.NO: 37 /2018

Between:
Yata Vamsi Krishna
...Petitioner/Proposed Guardian
AND
Yata Mohan Rao and Others
....Respondents
To,
R-4: Vanama Sitarama Nageswara Rao, S/o.Venkatratnam,
R-5: Tadikonda Srinivasa Rao, S/o.Raja Rao,
R-6: Tadikonda Bala Subramanya Panakala Rao,All are R/o.Door No:23-7-87, Isukavaaguveedhi, R.Agraharam, Guntur Dist.

పై నెంబరు దావాలోని I.A. No:17/2020, I.A. No:18/2020 &I.A. No:19/2020 పిటీషనులలో 4 నుండి 6వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-05-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-05-2023

ఎం.పిచ్చయ్య,
ఎం.జగన్నాధం,
పిటీషనర్/ప్రపోజ్డ్ గార్డియన్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఐ.పి. నెం. 23/2023

బిట్వీన్ :
జగ్గురోతి శ్రీనివాసరావు ... పిటీషనర్
వర్సెస్
నరేంద్రజైన్ మరియు 9 వగైరాలు ... రెస్పాండెంట్స్
టు :
R1 : నరేంద్రజైన్ తండ్రి జైన్, నివాసము, బద్రి హెరిటేజ్ అపార్ట్‌మెంట్, నక్కలరోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
R2: అంకిత్‌కుమార్ తండ్రి జైన్, నివాసము, బద్రి హెరిటేజ్ అపార్ట్‌మెంట్, నక్కలరోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
R3 : మోహిత్ జైన్ తండ్రి నరేంద్ర జైన్, నివాసము, బద్రి హెరిటేజ్ అపార్ట్‌మెంట్, నక్కలరోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
R4 : కడాల చంద్రశేఖర్ @ లక్ష్మణ్ తండ్రి ముఖలింగం, నివాసము : పారడైజ్ లోటస్ శ్రీ వాస్తవ అపార్ట్‌మెంట్ 5వ ఫ్లోర్, ప్రగతి నగర్, హైదరాబాద్.
R5 : అవినాష్ జైన్ తండ్రి అవినాష్, నివాసము : శ్రీ అంబిక గోల్డ్, థర్డ్ ఫ్లోర్, పివిపి గోల్డ్ సెంటర్, పాట్ మార్కెట్, సికింద్రాబాద్.
R6 : తేనేల లక్ష్మీకాంతం తండ్రి పాపయ్య, నివాసము : దువ్వాడ పోస్ట్, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
R7 : ఈమ్మండి గోపినాథ్ తండ్రి ఆదినారాయణ, నివాసం : కొప్పురావు కాలనీ, 8వ లైన్, మంగళగిరి, గుంటూరుజిల్లా.
R8 : మీసాల శ్రీనివాసరావు, తండ్రి జగ్గునాయుడు, నివాసం: డోర్ నెం.30-64, గుండయ్యతోట, చిలకలూరిపేట టౌన్, పల్నాడుజిల్లా.
R9 : పీటర్ ములకా తండ్రి అబూ ములకా, నివాసం డోర్ నెం.108, పి.బి.ఈ.ఎల్. సిటీ, పీరన్ చెరువు, హైదరాబాద్.
R10 : జొన్నాదుల విజయశంకర్, తండ్రి వీరాస్వామి, నివాసం: డోర్ నెం. 82-282, భార్గవపేట, మంగళగిరి, గుంటూరుజిల్లా.

సదరు పై తెలిపిన పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్ పైన ఐ.పి. దాఖలు చేసినాడు. ఐ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ కాగా ఇంకా ఇతరులు ఎవరైనా యున్న యెడల శ్రీ కోర్టువారి ఎదుట ది. 16-06-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట మీరు హాజరు కాబడి మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

వాయిదాతేది : 16-06-2023

ఇట్లు
బి.రాజేష్
పిటీషనర్ తరపు న్యాయవాది
నరసరావుపేట,

వికలాంగుడైన కుమారుడితో నాగలక్ష్మి

పరిహారం, పింఛను కోసం

కాళ్లరిగేలా తిరుగుతున్న కౌలురైతు భార్య

ప్రజాశక్తి - నరసరావుపేట

వ్యవసాయం కోసం చేసిన అప్పుల బాధ తాళలేక తన భర్త ఆత్మహత్య చేసుకోగా పరిహారంగా రావాల్సిన నగదు కోసం భార్య మానసిక వికలాంగుడైన తన బిడ్డను తీసుకుని కాళ్లరిగేలా తిరుగుతోంది. అయినా ఫలితం లేకపోవడంతో విసిగివేసారిన బాధితురాలు మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పడిగాపులు గాస్తోంది. దీనిపై బాధితురాలి వివరాల ప్రకారం.. పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువకు చెందిన వనపర్తి ఎర్మీయ్య 8 ఎకరాల వరకూ కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి, వరి పంటలు సాగు చేశాడు. కొన్నేళ్లపాటు వరుసగా నష్టాలు రావడంతో అప్పులు పెరిగి వాటిని తీర్చే మార్గం తోచక తీవ్ర మానసిక వేదనతో 8 నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు కాగా వీరిలో ఇద్దరు వికలాంగులే. భర్త మరణం అనంతరం వీరి పోషణ, సంరక్షణ బాధ్యతను ఎర్మీయ్య భార్య నాగలక్ష్మిపై పడింది. కూలి పనులు చేసుకుంటూనే బిడ్డలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇద్దరు బిడ్డలు వికలాంగులు కావడంతో ఇంటి వద్దే ఉంటూ వారిని సంరక్షించుకోవాల్సి వస్తోంది. దీంతో నాగలక్ష్మి కూలి పనులకు వెళ్లడానికి వీలు కాక కుటుంబ పోషణ కష్టమవుతోంది. ఈ క్రమంలో కౌలురైతు ఆత్మహత్యకు ప్రభుత్వం పరిహారంగా వచ్చే రూ.7 లక్షలు వస్తే ఇల్లు గడవడానికి కాస్త వెసులుబాటు దొరుకుతుందని భావించిన బాధితురాలు అధికారులను సంప్రదించగా తన భర్త పేరు ఆధార్ కార్డులో ఎర్మీయ్యగా ఉంటే ఆన్‌లైన్‌లో వీరయ్యగా నమోదైందని చెప్పారు. దీన్ని సరిచేసుకుంటేనే పరిహారం అందుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారని, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని బాధితురాలు వాపోయారు. పరిహారం ఇవ్వడంతోపాటు మానసిక వికలాంగులైన తన కుమారులకు పింఛనూ మంజూరు చేయాలని, లేకుంటే ఆత్మహత్యే శరణ్యమని బాధితురాలు కన్నీరు మున్నీరవుతోంది.

సైబర్ మోసాలపట్ల జాగ్రత్త : డీఎస్పీ

ప్రజాశక్తి - రెంటచింతల

మోసపూరితమైన ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు గురజాల డీఎస్పీ బి.మెహర్ జయరాం ప్రసాద్ సూచించారు. రెంటచింతల పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింకులను, మెసేజ్‌లను క్లిక్ చేయొద్దని, అధిక వడ్డీ ఆశ చూపి పెట్టుబడికి రెట్టింపు సొమ్ము వస్తుందని చాలామంది అమాయకులను మోసం చేస్తున్నారని తెలిపారు. టెక్నాలజీని ఆసరాగా చేసుకుని నకిలీ వెబ్‌సైట్ల ద్వారా డబ్బులు గుంజుతున్నారని చెప్పారు. పెట్టుబడికి రెట్టింపు డబ్బులు, ఉద్యోగాలు, తదితర మోసాలు పెరిగిన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, మోసాలకు గురైనవారు పోలీసులను సత్వరమే సంప్రదించాలని సూచించారు. ఆయనవెంట ఎస్ఐ సమీర్‌బాషా, సిబ్బంది ఉన్నారు.

బిజెపిని గద్దె దించేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకమవ్వాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు
- చిలకలూరిపేటలో ప్రచారభేరీ బహిరంగ సభ
- జిల్లాలో పలుచోట్ల కొనసాగిన సిపిఎం, సిపిఐ ప్రచారాలు

సభలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య, వేదికపై నాగేశ్వరరావు, మారుతివరప్రసాద్,వై.రాధాకృష్ణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

బిజెపిని గద్దె దించేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఒకే వేదికపైకి రావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరిలో భాగంగా మంగళవారం పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. వేదికపైకి అతిథులను సిరై పట్టణ కార్యదర్శి పి.రామారావు ఆహ్వానించగా సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిచారు. కృష్ణయ్య, నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక్కొక్కరి మీద రూ.3 వేల వరకూ అప్పును పెట్టారని, మరోవైపు దేశ సంపదను మోడీ కుబేరులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని, ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, రాజధాని నిర్మాణానికి నిధులు, విశాఖ ఉక్కు తదితర విషయాల్లో రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదని అన్నారు. బిజెపి విషకౌగిలి నుండి వైసిపి, టిడిపి, జనసేన బయటపడాలని హితవు పలికారు. ప్రజల మధ్య చీలికలు తేవడం మినహా ఈ తొమ్మిదేళ్ల పాలనలో బిజెపి ఏం చేసిందని ప్రశ్నించారు. మోడీ అధికారం చేపట్టే నాటికి దేశానికి రూ.47 లక్షల కోట్ల అప్పు ఉంటే నేడు రూ.150 లక్షల కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక, పారిశ్రామిక, రాజకీయ రంగాలను నాశనం చేస్తున్న మోడీ విధానాలను తిప్పికొట్టడానికి ప్రజలు మరోస్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి విషయంలోనూ బిజెపి ఢిల్లీలో ఒకమాట, రాష్ట్రంలో ఒక మాటతో మభ్యపెడుతోందని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకపోగా కేంద్రం ఆదేశాలతో ప్రజలపై భారాలు వేస్తోందని అన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ పార్లమెంటులో 175 బిల్లులు ఆమోదిస్తే వాటిల్లో 100 బిల్లుల ప్రజలపై భారాలు మోపేవేనన్నారు. వీటికి రాష్ట్రంలోని ఎంపీలు మద్దతు తెలిపారని చెప్పారు. పేదలు, ధనిక అంతరం పెరుగుతోందని, పేదలు మరింత దారిద్ర్యంలోకి కూరుకు పోతున్నారని ఆందో ళన వెలిబుచ్చారు. వ్యవసాయం నుండి రైతులను తరిమేయడానికి ఎరువులపై సబ్సిడీలు తొలగించారని, ధరలు పెంచారని, పంటలకు మద్దతు ధరలు దక్కకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరం నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వమే పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యు.నాగేశ్వరరావు, గని, ఎన్.సుబ్బాయమ్మ, టి.కోటేశ్వరరావు, భారీగా సిపిఎం, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట : తొమ్మిదేళ్ల మోడీ పాలన కోట్లకు పడగలెత్తిన కుబేరుల కోసం మినహా సామాన్య ప్రజలకు ఏమాత్రమూ ఉపయోగకరంగా లేదని సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, కె.హనుమంతరెడ్డి విమర్శించారు. స్థానిక కంభంపాలెంలో నిర్వహించిన ప్రచార భేరీలో వారు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేయడమే కేంద్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందని, దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు సిలార్ మసూద్, మస్తాన్‌వలి, రాంబాబు, సుభాని, శ్రీనివాసరావు, యు.రంగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : మోడీని గద్దె దించి దేశాన్ని రక్షించుకోవడానికి సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న ప్రచార భేరిని మండలంలోని బ్రాహ్మణపల్లి, కామేపల్లి, పెద్దఅగ్రహారం, సేన అగ్రహారం, చెన్నై పాలెం, కరాలపాడు, తుమ్మలచెరువు తదితర గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, జె.కృష్ణనాయక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్షాలు పోరాడుతున్నారని, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ఇందులో భాగంగా పిడుగురాళ్లలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే ప్రచారభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభ ఐలాండ్ సెంటర్ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రచారంలో నాయకులు షేక్ బాబు, ఆర్.వీరయ్య, పి.సుజాత, కె.సూర్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు : మండలంలోని కుంకలగుంటలో ప్రచారం నిర్వహించగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెడుతోందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తోందని విమర్శించారు. ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.పిచ్చారావు, ఇ.లక్ష్మారెడ్డి, అప్పిరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, సిహెచ్.కోటేశ్వరరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : మండలంలోని అబ్బూరు, ఫణిదం, డిడి పాలెం, రెంటపాళ్ల, కందులవారిపాలెం, భృగుబండ, ధూళిపాళ్ల, కంకణాలపల్లి తదితర గ్రామాల్లో ప్రచార భేరి నిర్వహించగా సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడారు. ఈనెల 28న సత్తెనపల్లి తాలూకా సెంటర్లో జరిగే బహిరంగ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు వి.శివనాగరాణి, ఆర్.పూర్ణచంద్రరావు, ఎం.నరసింహారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ, వి.తులసి, జె.రాజ్‌కుమార్, డి.అమూల్య పాల్గొన్నారు.

6 నెలలుగా జీతాలివ్వకుంటే ఎలా బతకాలి?

- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆగ్రహం
- సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా - సిఐటియు మద్దతు
- స్పందించకుంటే 29న మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చరిక

ప్రజాశక్తి - నరసరావుపేట

మాట్లాడుతున్న సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్

తమకు ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా వేధిస్తోందని, జీతాల్లేకుండా కుటుంబాలను ఎలా పోషించుకోవాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మండిపడ్డారు. జీతాలతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఏపీ జెఎసి అమరావతి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తం ఆందోళనల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. జెఎసి పల్నాడు జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరావు మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాధారణ ఉద్యోగులతో పాటు విధులు నిర్వహిస్తున్న తమ పట్ల వివక్ష ఎందుకని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే 29వ తేదీన మళ్లీ ధర్నా చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు మద్దతుగా సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ నెలల తరబడి జీతాలివ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి, నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 2018లో అప్పటి నిత్యావసర ధరల ప్రకారం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఎక్కడా అమలు కాలేదని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి హామీనిచ్చారని, దాన్ని నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదనే విషయం గుర్తించాలన్నారు. పెండింగ్ జీతాల విడుదలతోపాటు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు చేసే పోరాటాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. అనంతరం కాలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకంకు వినతిపత్రం అందజేశారు. ఎపి జెఎసి అమరావతి ఉపాధ్యక్షులు టాండన్, కార్యదర్శి తిరుమలరావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, విఆర్ఒ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామారావు, నాయకులు కెఎ.చారి పాల్గొన్నారు.

గుంటూరులో ప్రచారంలో పాల్గొన్న నాయకులు

పెదనందిపాడులో ఆటో ప్రచార జాతాను ప్రారంభిస్తున్న పాశం రామారావు

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుండి పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఆటో ప్రచార జాతను ప్రారంభిస్తున్నామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటో ప్రచార జాతాను ప్రారంభించి పావం రామారావు ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల పాలనలో పేద, మధ్య తరగతివర్గాల పై తీవ్రభారాలు మోపారని పెట్రోలు డీజిల్, వంట గ్యాసు, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచారన్నారు ప్రజల భాగస్వామ్యంతో నిర్మించుకున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను విశాఖ ఉక్కు, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నారన్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల పరం చేయాలని చూస్తున్నారన్నారు. కార్మిక హక్కులను కాలరాచే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని, పెట్టుబడిదారీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నా రన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదానిలకు దోచిపెడుతు, మతతత్వ విధానాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపిని ఒక్కమాటన్నా అనడం లేదన్నారు. ఈ విధానాలను ప్రజలు గమనించాలని, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించే ప్రక్రియకు భూసేకరణకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కాల్వ పనులు పూర్తయ్యేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఆటో ప్రచార జాత పెదనందిపాడు మండలంలో నాగులపాడు, పవిడి వారి పాలెం, పుసులూరు, కాత్రపాడు, వరగాని, పాలపర్రు, రాజుపాలెం, అన్నారం ఉప్పలపాడు, జరుగుల వారి పాలెం గ్రామాలలో, కాకుమాను మండలం కొమ్మూరు, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు, బి కే పాలెం, పెద్దివారిపాలెం గ్రామాలలో కరపత్రాలు పంచుతూ గ్రూప్ మీటింగులు నిర్వహిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచారంలో సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, పిల్లలమర్రి బాలకృష్ణ, కాకుమాను సిపిఎం మండల కార్యదర్శి కందుల శ్రీను, కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ దేవరకొండ శ్రీను, ఏ యశ్వంత్, పి భువనేశ్వరి, పటాన్ సలీం, పసుపులేటి శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపియం, సిపిఐ తలపెట్టిన ప్రచార భేరిలో భాగంగా మంగళవారం ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక స్వర్ణభారతి నగర్, కృష్ణతులసీ నగర్, ఇద్యా నగర్, మిషన్ ఫారం తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇన్నర్ రింగురోడ్డులోని ఆర్టీఓ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సిపియం నగర కమిటీ సభ్యులు షేక్.ఖాసిం షహీద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం బిజెపి ప్రభుత్వానికి పట్టదని, బడా ధనవంతుల ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. కోవిడ్ సమయంలోనూ ధరలు పెంచి, ప్రజలపై అలవికాని భారాలు మోపిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. 8 ఏళ్ల కాలంలో ప్రజలకు ఉపయోగపడే చర్యలు ఒక్కటీ చేపట్టలేదన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె.మల్యాద్రి, సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు ఖాసింవలి, బి.సత్యనారాయణ, షేక్.మస్తాన్‌వలి, నికల్సన్, ఆంజనేయులు, సిపిఐ నాయకులు అరుణ్‌కుమార్, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వరికెపూడిశెల ప్రాజెక్టుకు అనుమతి : ఎంపీ

ప్రజాశక్తి -గుంటూరు జిల్లాప్రతినిధి

వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం వైల్డ్ లైఫ్ అనుమతులు మంజూరు చేసిందని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అనుమతి కోసం చాలా కాలంగా పోరాడుతున్నామని తెలిపారు. మొత్తం 19.13హెక్టార్ల అటవీ భూమి తరలింపునకు అనుమతులు మంజూరు చేశారని అన్నారు. ఈ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసి.. కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పల్నాటి ప్రాంత వాసుల 7 దశాబ్దాల కల, అతిపెద్ద నీటి ప్రాజెక్టు వరికెపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ఘట్టం అయిన వైల్డ్ లైఫ్ (వన్య ప్రాణుల) అనుమతులకు క్లియరెన్స్‌లను కేంద్రం ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి క్లియరెన్స్‌లు పొందటానికి రాష్ట్రం ప్రభుత్వం నుండి పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుండి అనుమతులను మంగళవారం జారీ చేసిందన్నారు.

ధర్నాలో పాల్గొన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

రెగ్యులర్‌గా మోసపోతున్నాం

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగంలో చేరినప్పటి నుంచి రెగ్యులర్‌గా మోసపోతూనే ఉన్నామని, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా తమను వంచనకు గురి చేశారని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమంలో భాగంగా మంగళవారం గుంటూరులో కాంట్రాక్టు ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో జేఏసీ రాష్ట్ర ట్రెజరర్ మురళీకష్ణ, జిల్లా అధ్యక్షుడు కె.సంగీతరావు, సెక్రెటరీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు విధానంలో శ్రమ దోపిడీ మినహా ఉద్యోగులకు మిగిలేది ఏమీ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మాట ఇచ్చి ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. అందరికీ సమాన పని ఉన్నప్పుడు వేతనంలో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీవో నంబర్ 27 రద్దు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నింపాలని కోరారు. లేదంటే ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు మరింత ఉద్యమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు రాధ కష్ణమూర్తి, యూపీఎస్ అమరావతి నాయకులు ఆసిఫ్, ఆచారి, మణిబాబు శ్రీనుబాబు, భాస్కర్, నాగేశ్వరరావు, కాజా వివిధ శాఖల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు వేసవి అలవెన్స్ ఇవ్వాలి : వ్యకాస

ప్రజాశకిత - తాడికొండ :ఉపాధి హామీ కార్మికులకు వేసవి అలవెన్స్ ఇవ్వాలని, రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని, పలుగు, పారా, మంచినీళ్లకు, డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం తాడికొండ గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి గతం కంటే నిధులు తగ్గించి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చాయని వ్యవసాయ రంగంలో కొద్ది రోజులు మాత్రమే పని ఉంటుందని పనులు లేక వ్యవసాయ కూలీలు, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని చూపించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద రెండు వందల రోజులు పనులు కల్పించి, రూ.600

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి కార్మికులకు కనీసం మెడికల్ కిట్లు కూడా అందజేయడం లేదన్నారు. డిసెంబర్ మూడో వారంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకుడు చింతల భాస్కరరావు, కనగాల పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు

బాజీ మాష్టారుకు రూ.2 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాడికొండ, తుళ్లూరు :మండలంలోని పొన్నెకల్లు హైస్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ కార్యకర్త ఎస్‌కె బాజీ రెండు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్‌కు గురయ్యారు. అనారోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో తాడికొండ మండల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయుల నుండి రూ. 1,08,250లు, తుళ్లూరు మండలం ఉపాధ్యాయు ల నుండి రూ.లక్ష కలిపి మొత్తం రూ.2లక్షల8వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు బాజీకి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆదిలక్ష్మీ , జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్, జిల్లా కార్యదర్శి షకీలా బేగం, జిల్లా కార్యదర్శి ఆదినారాయణ రాష్ట్ర బాధ్యులు అడవి శ్రీనివాసరావు, తాడికొండ మండల శాఖ అధ్యక్షులు ధనలక్ష్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, తుళ్ళూరు మండల శాఖ అధ్యక్షులు ఎ.రఘునాథ్, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు , బి. శ్రీనివాసరావు, అనూరాధ ,తిరుపతమ్మ , సుకన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఒకటో తేదీనే జీతాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఒకటో తారీకునే విద్యుత్ ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని విద్యుత్ శాఖ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీరు అవుల మురళీకృష్ణ యాదవ్‌కు సంగడిగుంటలోని విద్యుత్ భవన్‌లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రీజనల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. నాగబ్రహ్మాచారి, దాసరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు పిల్లల చదువులకు, ఇంటి నిర్మాణానికి, ఇతర అవసరాల కోసం బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని ఉన్నారని, ఒకటో తేదీన జీతం పడకపోవటం వల్ల రుణాలు పొందిన ఉద్యోగులు ఇఎంఐలు సకాలంలో చెల్లించలేకపోతున్నారని, దీంతో పెనాల్టీలు పడుతున్నాయని, సిబిల్ స్కోర్ కూడా పడి పోతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ఒకటో తేదీన జీతాలు ఇచ్చి ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.సుబ్బారెడ్డి, సింహాద్రి, చంద్రశేఖర్, ఆచారి, శివనాగేశ్వరరావు, అరుణ్‌కుమార్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీల అసోసియేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి :మంగళగిరిలోని నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గుంటూరు, బాపట్ల మరియు పల్నాడు జిల్లాలలో ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్న యాజమాన్యాలు మంగళవారం సమవేశమై నూతన అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నూతన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా మంగళగిరి నలంద కళాశాల నుండి డి శ్రీనివాసరావు, తెనాలి సెయింట్ పౌల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల నుండి ఎంఎ లింకన్‌బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా బాపట్ల జిల్లా రేపల్లె విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల నుండి ఎండి సాజిద్ పాషా, జాయింట్ సెక్రటరీగా హారిక ఒకేషనల్ జూనియర్ కళాశాల నుండి షేక్ సుబాని, కోశాధికారిగా గుంటూరు ఒకేషనల్ కళాశాల నుండి త్రినాథ్ వెంకటేశ్వరరావు, సభ్యులుగా తెనాలి నుండి నాగేంద్రబాబు, ప్రసన్న, పల్నాడు జిల్లా మాచర్ల నుండి విజయకుమార్‌లను అసోసియేషన్ కమిటీకి ఎన్నికయ్యారు.

రూ.రెండు కోసం పక్క రాష్ట్రానికి వాహనాలు

దెబ్బతింటున్న స్థానిక బంకుల వ్యాపారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రెండు రూపాయల కోసం వాహనాలు తెలంగాణకు తరలివెళ్తున్నాయి. ఫలితంగా స్థానికంగా తమ వ్యాపారం దెబ్బతింటోందని యజమానులు వాపోతున్నారు. పెట్రో ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన నేపథ్యంలో ఆ భారం నుండి తప్పించుకోవడానికి వాహనదార్లు వీలున్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదనేదానికి ఇదొక నిదర్శనంగా నిలుస్తోంది.

చిలకలూరిపేట పట్టణంలో వివిధ కంపెనీలకు చెందిన 16 పెట్రోల్ బంకులున్నాయి. పట్టణం నుండి వందల సంఖ్యలో లారీలు జామాయిల్, సుబాబుల్ కర్రలు, పొగాకును ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుంటాయి. ప్రయాణికుల వాహనాలు సైతం అనేకం సుదూర ప్రాంతాలకు వెళ్లివస్తుంటాయి. ఈ వాహన యజమానులంతా గతంలో స్థానిక పెట్రోల్ బంకుల్లో ఆయిల్‌ను కొట్టించుకునే వారు. అయితే ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో డీజిల్ ధర రూ.2 తక్కువగా ఉండడంతో వాహన యజమానులు ఆయిల్ కొట్టించుకునే పద్ధతిని మార్చుకున్నారు. తెలంగాణ లోకి వెళ్లడానికి అవసరమైనంత వరకే డీజిల్‌ను స్థానికంగా కొట్టించుకుని తెలంగాణలోకి ప్రవేశించాక అక్కడ ఫుల్ ట్యాంక్ చేయించుకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో సైతం అక్కడే ఆయిల్ కొట్టించుకుని వస్తున్నారు. దీంతో తమకు లక్షల లీటర్ల డీజిల్ విక్రయాలు దెబ్బతింటున్నాయని స్థానిక బంకు యజమానులు చెబుతున్నారు. గతంలో వాహన యజమానులు తమ వద్దే ఆయిల్ కొట్టించుకునేవారని, కొంతమంది అప్పు చేసి బాడుగకు వెళ్లి వచ్చాక ఆ డబ్బులు ఇచ్చేవారని, ఇప్పుడు ఆ వెసులుబాటునూ కాదని పక్క రాష్ట్రంలో తక్కువ ధరకు డీజిల్ కొంటున్నారని చెబుతున్నారు.

పట్టణంలో 600 వరకు లారీలు, 100 వరకు ట్రావెల్స్ వాహనాలు ఉన్నాయి. లారీలు నెలలో ఐదారుసార్లు సరుకును తీసుకెళ్లి తిరిగి వస్తుంటాయి. సాధారణంగా ఒక లారీకి ఫుల్ ట్యాంక్ కావాలంటే 380 లీటర్లు, డబుల్ ట్యాంకులుంటే 600 లీటర్లు పడుతుంది. లీటరు నాలుగు కిలోమీటర్ల వరకూ మైలైజీ ఉంటుంది. ప్రయాణికులతో నడిచే ట్రావెల్ వాహనానికైతే 50-70 లీటర్ల వరకూ డీజిల్ అవసరం అవుతుంది. ఈ లెక్కన తెలంగాణలో డీజిల్ కొనడం వల్ల ఒకసారి ట్యాంక్ ఫుల్ చేస్తే లారీకి రూ.వెయ్యికి పైగా, ట్రావెల్ వాహనానికి రూ.వందకు పైగా డబ్బులు మిగిలే అవకాశం ఉంది. దీంతో ఇక్కడి వాహనదార్లు తెలంగాణలో డీజిల్ కొనుగోలుకే ఆసక్తి చూపుతున్నారు.

మరోవైపు తమకు గతం కంటే పన్నులు, ఖర్చులు రెట్టింపయ్యాయని, కమీషన్ మాత్రం పెరగడం లేదని బంకు యజమానులు చెబుతున్నారు. బంకులో వినియోగించే వస్తువులు రెండు మూడేళ్లకోసారి పాడవుతుంటాయని, వాటి కనుగోలుకు గతంలో ఇచ్చే సబ్సిడీనీ ఎత్తేశారని అంటున్నారు. ఇంధనం కొనుగోలుకు బ్యాంకులూ రుణాలు ఇవ్వవని చెబుతున్నారు. వీటన్నింటికి తోడు తాజాగా సరుకు రవాణా వాహనాలు, ట్రావెల్స్ వాహనాలు పక్క రాష్ట్రంలో ఆయిల్‌ను కొంటున్నాయని, దీంతో తమ వ్యాపారం దెబ్బతింటోందని అంటున్నారు.

మలేరియా మహమ్మారిని అరికడదాం..

- అవగాహన ర్యాలీని ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్
- జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు, సదస్సులు

నరసరావుపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - నరసరావుపేట

మలేరియా మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, వైద్య సిబ్బంది చేస్తున్న కృషికి ప్రజలు కూడా సహకరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. మలేరియా దినోత్సవం సందర్భంగా పల్నాడు రోడ్డులోని ఏరియా హాస్పిటల్ వద్ద నుండి పల్నాడు బస్టాండ్ వరకు చేపట్టిన మలేరియా అవగాహన ర్యాలీని కలెక్టర్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తెలంగాణ రాష్ట్రంలో పరిశోధన జరిపి మలేరియా వ్యాధికి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి కారణమని తెలుసుకున్న ఈ రోజును ప్రపంచ మలేరియా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను, వైద్యారోగ్య సిబ్బంది చేస్తున్న కృషిని వివరించారు. ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వస్తుందని, ఈ దోమలు పెరగడానికి గిరిజన ప్రాంతం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. మలేరియా సంబంధించిన పరీక్షలు, మలేరియా జ్వరం మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ఆరోగ్య, ఆశ కార్యకర్తకు సంప్రదించాలని సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి మాట్లాడుతూ మలేరియా నిర్మూలనలో అన్ని శాఖలు భాగస్వామి కావాలన్నారు. ప్రజలు పరిసరాలు శుభ్రత పాటించాలని, నీరు, మురుగు నీల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు.

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. డిడిఒ డా.ఎస్.రేవతిభాయి, వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడారు. ఎంపిహెచ్ఇఒలు సురేష్, శ్రీనివాసనరావు, పిహెచ్ ఎన్.సుజాతకుమారి, హెల్త్ సూపర్ వైజర్ అబ్దుల్ రహమాన్, ఎఎన్ఎంలు భారతి, పద్మావతి, పార్వతి, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఒ పున్నారావు, హెచ్ఎస్‌లు రాజశేఖర్, కోటేశ్వరరావు, హెచ్‌విలు గంగానమ్మ, పెర్సీ, పిహెచ్‌సిలోని ఎఎన్ఎంలు, ఆరోగయ్య సిబంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెంలో ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి కెవి కోటేశ్వరావు మాట్లాడారు. వైవాక్స్ (పి.వి), ఫాల్సి ఫారం (పి.ఎఫ్) అనే రెండుకాలుగా మలేరియా వస్తుందని, రెండు రకం ప్రమాదకరమని చెప్పారు. గర్భిణులు, చిన్న పిల్లలకు ఇది ఎక్కువగా వస్తుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మణికుమారి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఇస్తారని చెప్పారు. ఆరోగ్య అధికారి శ్రీనివాస్‌రావు, నర్స్ రాణీ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో పిహెచ్‌సి డాక్టర్ రమాదేవి మాట్లాడారు. సిహెచ్ఒ ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్ పీటర్ డామియెన్, నాగమల్లేశ్వరరావు, జోస్ఫిన్ రాణి, భవాని కుమారి, మధు, కమల, శాంతి, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. డాక్టర్ ప్రసాద్ నాయక్ మాట్లాడారు. అజీజ్, పద్మావతి, జానకిదేవి, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

రొంపిచర్ల

యడ్లపాడు

బెల్లంకొండ

ముప్పాళ్ల

నీటీ ఎద్దడి పరిష్కారానికి రూ.16.20 లక్షలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారణకు జిల్లా పరిషత్ నుంచి రూ.16.20 లక్షలు విడుదలైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నరేంద్రరెడ్డి తెలిపారు. ఒక్కో బోరుకు రూ.1.80 లక్షలు చొప్పున తొమ్మిది బోర్లకు కేటాయించినట్లు పేర్కొన్నారు. పాల్వాయి, రెంటచింతల, మెట్టగుడిపాటు, మల్లవారంలో పనులు చేయనున్నట్లు వివరించారు.

పలు వార్డుల్లో తాగునీటి సమస్య

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని 12, 13, 14 వార్డుల్లో తాగునీటి కోసం స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కె రఫాని తెలిపారు. వార్డుల్లో మంగళవారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రధాన కూడలి, మార్కెట్ యార్డు, ఎఎంజి ఎదుటున్న చెక్‌పోస్టు వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశీలనలో కమిషనర్ గోవిందరావు, కౌన్సిలర్లు ఎడ్ల సురేష్, షేక్ జమీల, యార్డు చైర్మన్ టి.రాజేంద్రప్రసాద్, టి.బ్రహ్మస్వాములు, విశ్వనాథం, పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అవార్డులు అందుకున్న సర్పంచ్‌లకు సత్కారం

ప్రజాశక్తి - నాదెండ్ల

ఉత్తమ పంచాయతీలుగా అవార్డు అదుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులను మంగళవారం సన్మానించారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి ఉత్తమ పంచాయతీ అవార్డులు అందుకున్న ఇర్లపాడు సర్పంచ్ మంగు రమాదేవి, తూబాడు సర్పంచ్ కాశయ్య, కార్యదర్శులు మాధవి, జారీనా బేగంను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. నీటి సమృద్ధి, జలవనరుల వినియోగంలో తూబాడుకు, సామాజిక భద్రత విభాగంలో ఇర్లపాడుకు అవార్డులు దక్కాయి. కార్యక్రమంలో ఎంపిపి టి.రాణి, ఎంపిడిఒ షేక్ జాకీర్ హుస్సేన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగంలో అధికారులు, సిబ్బంది

నాగిరెడ్డిపాలెంలో వరి పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - బెల్లంకొండ

ప్రధానమంత్రి పంటల బీమా యోజన పథకం కింద పంట దిగుబడి అంచనాల్లో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపాలెంలో మంగళవారం వరిలో పంటకోత ప్రయోగం చేశారు. మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య పర్యవేక్షణలో రైతు వి.శివారెడ్డి పొలంలో ప్రయోగం చేపట్టారు. 5x5 మీటర్ల విస్తీర్ణంలో 13.700 గ్రాములు తడి దాన్యం దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.వెంకట అయ్యప్ప, బహుళ ప్రయోజన విస్తరణాధికారి వై.శ్యామ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్‌యాదవ్

కారెంపూడిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కారెంపూడి

వేసవి నేపథ్యంలో మండల కేంద్రమైన కారెంపూడిలోని గ్రామ కచేరిలో చలివేంద్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. వివిధ పనులు నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శారద శ్రీనివాస్‌రెడ్డి, జెడ్‌పిటిసి షేక్ షఫీ, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్ జానిబాషా, కె.చంద్రశేఖర్, విఆర్ఒ కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కసిన్య నాయక్, గోపి, విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ

మంగళగిరిలో ర్యాలీని ప్రారంభిస్తున్న హేమమాలిని

తెనాలి ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్, ఆరోగ్య సిబ్బంది

దోమల నియంత్రణతోనే మలేరియా నివారణ

ప్రజాశక్తి-గుంటూరు: మలేరియా వ్యాధిని 2030 నాటికి పూర్తిగా నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యంగా నిర్దేశించినందున ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి రమేష్ హాస్పిటల్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని డిఎంఅండ్‌హెచ్‌ఒ శ్రావణ్ బాబు ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా మన పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి టి.ఎం.జె.సుబ్బరాయణం, డిపియంఒ డాక్టర్ రత్నమన్మోహన్, డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ లక్ష్మానాయక్ సిబ్బంది పాల్గొన్నారు. **మంగళగిరి:** నగరంలో మలేరియా సబ్ యూనిట్, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం మలేరియాపై అవగాహన ర్యాలి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలిని హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ గీతా పద్మజ, గణపతి నగర్ యూపీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజీవ్, ఎన్నారై వైస్ ప్రిన్సిపాల్ సునీత,మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ.శ్రీమన్నారాయణ, ఎన్నారై, ఎయిమ్స్ కాలేజీ విద్యార్థులు, ఆశాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పురపాలక సంఘం, పట్టణ మలేరియా, ఫైలేరియా విభాగాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గాంధీ చౌక్ వరకూ కొనసాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెచ్ నిర్మల, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎ,రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, అధికారులు , హెల్త్ సూపర్‌వైజర్లు , హెల్త్ సెక్రటరీలు, ఆర్పీలు, నగరదీపికలు పాల్గొన్నారు **మంగళగిరి రూరల్:** మంగళవారం నగర పరిధి యర్రబాలెం లోని డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ వి.రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వలనే వస్తుందని, కాబట్టి అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ దోమతెరలు తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి కే లక్ష్మీ మనోహర్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.**కొల్లిపర:** దోమల నిర్మూలన ద్వారా మలేరియా వ్యాధినీ నిర్మూలించొచ్చని మండల వైద్యాధికారులు డాక్టర్ లక్ష్మి సుధా అన్నారు మంగళవారం మండలంలోని మున్నంగి, వల్లభాపురం, కొల్లిపరలో మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ యా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. బాలచంద్ర మౌళి, ఆరోగ్య అధికారులు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపులో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్: మండలంలోని నూతక్కి గ్రామంలో ఇంటి పన్నుల చెల్లింపులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు భీమిరెడ్డి జానారెడ్డి మంగళవారం కోరారు. గతంలో బిల్ కలెక్టర్ రెవెన్యూ అధికారి ఇంటికి వచ్చి డిమాండ్ నోటీస్ అందించి పన్నులు కట్టించుకునే వారిని ఇప్పుడు అలాంటి వాటిని స్వస్తి పలికారని చెప్పారు. గ్రామంలో కేవలం మైక్ ప్రచారం నిర్వహించి ఇంటి పన్ను చెల్లించాలని పేర్కొనడం విచారకరమన్నారు. సచివాలయాలకు వెళ్లి పన్ను చెల్లించాలని చెబుతున్నారని దీనివలన రైతులు పనులను మానుకోవాల్సి వస్తుందన్నారు. గత మూడు రోజుల నుండి సచివాలయాల చుట్టూ తిరుగుతున్న సర్వర్ సమస్యల కారణంగా తాము ఇంటి పన్నును చెల్లించలేకపోతున్నామని చెప్పారు. ఇంటి పన్నును చెల్లించిన వారికి తెల్ల కాగితంపై రసీదు ఇస్తున్నారని దానిపై ఎటువంటి లోగోలు ఉండటం లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

శివశంకరరావుకు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

సాంఘిక నాటక కళాకారుడు శివశంకరరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో మంగళవారం ఎన్‌టిఆర్ నటించిన ఎర్రకోటవీరుడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు కాజా శివ శంకరరావును పార్టీ నాయకులు టి. హరిప్రసాద్, షేక్ మస్తాన్ బాషా, షేక్ అల్తాఫ్, ఎ.ఆదినారాయణ, కుమార్‌బాబు, షేక్ ఖాదర్ బాషా, టి.శివనాగేశ్వరరావులు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎన్‌టిఆర్ జగన్, ఎం రాఘవరావు, ఎస్. సాంబశివరావు, కళాకారులు కృష్ణారావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో చైర్మన్ శివకుమార్, ప్రిన్సిపల్ రాంచంద్

ప్రాంగణ ఎంపికల్లో ఎఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ప్రకాశం రోడ్డులోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందారని ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం కళాశాల్లో వివరాలను వెల్లడించారు. ఏపి, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రూ.500కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్న రాధారామ్ మార్కెటింగ్ సంస్థ కళాశాల్లో బిఏ. బిఎస్సి, బికాం ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఎంపికల్లో 151 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఎంపికైన విద్యార్థులు కొందరు మే నెలలో, మరికొందరు జూన్ నెలలో ఉద్యోగాల్లో చేరాల్సి ఉంటుందన్నారు. వీరికి ప్రారంభంలో నెలకు రూ.19,250 వేతనంగా పొందుతారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాంచంంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న న్యాయమూర్తులకు సత్కారం

ప్రజాశక్తి - తెనాలి

బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ హాల్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ మంగళవారం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ టి రామచంద్రుడు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్, ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మహమ్మద్ రహమతుల్లాను అసోసియేషన్ సత్కరించింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఎంతో నిబద్ధతతో పనిచేసిన న్యాయమూర్తులు, బదిలీపై వెళుతున్న స్థానంలోనూ అదే స్ఫూర్తితో పనిచేయాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సత్కారం పొందిన న్యాయమూర్తులు మాట్లాడుతూ తెనాలి కోర్టు ప్రాంగణంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కేసుల సత్వర పరిష్కారంలో న్యాయవాదుల సహకారం కూడా గొప్పదన్నారు. కార్యక్రమంలో రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.శ్రీసీత, అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. రాజశేఖర్, కార్యదర్శి హెచ్ గౌరీ శంకర్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆర్. వీరనారాయణ

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-కొల్లిపర

విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన పరిపూర్ణ విద్యను అభ్యసించాలని వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అన్నారు. మంగళవారం కొల్లిపరలోని వివేకా విద్యా సంస్థలో జరిగిన సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రులు పిల్లలతో సన్నిహితంగా మెలుగుతూ మంచి మార్గంలో నడిపించాలన్నారు. నర్సరీ విద్యార్థులకు ఎల్‌కెజి, యూకేజీలలో పై తరగతులకు ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్లను అందజేశారు. అవుతురామిరెడ్డి జూనియర్ కళాశాల కోశాధికారి బొమ్మ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న, అక్షయ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భావితరాలకు సారవంతమైన భూమిని అందించాలి

ప్రజాశక్తి-కొల్లిపర

భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని బావితరాలకు సారవంతమైన భూమని అందించడం ప్రతి ఒక్క రైతు బాధ్యత అని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని దావులూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు పొట్టి మొక్కల శ్రీధర్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద పొలం గట్ల పైన రసాయనక రహిత కూరగాయలు పండించుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ గుంటూరు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. రాజకుమారి ప్రకృతి వ్యవసాయ పనితీరును ఆర్‌బికేల ద్వారా జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు వివరించారు. జెడిఎ నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయటం వలన పెట్టుబడులు తక్కువగాను నాణ్యమైన దిగుమతులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఏడిఏ కే వెంకట్రావు, ప్రకాశం ,బాపట్ల, పలనాడు జిల్లాల ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు సుభాషిని, వాణిశ్రీ ,అమలకుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాజకుమారి

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

మంగళగిరి రూరల్

మండలంలోని యర్రబాలెం శివాలయం ఎదుట స్థానిక యువత ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రం వద్ద మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యర్రబాలెంకు చెందిన గడదాసు దుర్గారావు జన్మదినోత్సవం సందర్భంగా బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల సాయి, లేళ్ల నరసింహారావు, భీమవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

'దళిత ద్రోహి చంద్రబాబు'

ప్రజాశక్తి-తాడేపల్లి: మాజీ సిఎం చంద్రబాబు అధికారంలో ఉండగా దళితులకు చేసిందేమీ లేదని,దళిత ద్రోహి చంద్రబాబేనని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె.కనకారావు విమర్శించారు. మంగళవారం బైపాస్‌రోడ్డులోని కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో దళిత ద్రోహి జగన్‌రెడ్డి, దళిత బాంధవుడు చంద్రబాబు అని పుస్తకాన్ని ఆవిష్కరించడం సిగ్గుచేటన్నారు. ఎస్‌సిల కోసం జగన్ ఎంతో చేశారని చెప్పారు. చంద్రబాబు హయాంలో దళితులకు రెండు మంత్రి పదవులు ఇస్తే జగన్ హయాంలో ఐదు మంత్రి పదవులు ఇచ్చారని చెప్పారు. సమావేశంలో వైసిపి తాడేపల్లి పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె. కనకారావు

పాఠశాలల్లో సామాజిక తనిఖీలపై శిక్షణ

ప్రజాశక్తి- తెనాలి

స్థానిక మారీసుపేట నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెనాలి, కొల్లిపర మండలాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 'నాడు నేడు'లో పాఠశాల సామాజిక తనిఖీ తల్లిదండ్రుల ద్వారా నిర్వహించాలన్న అంశంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన ఎం. ఏడుకొండలు, ఉన్నం ప్రసాద్ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ద్వారా సామాజిక తనిఖీ నిర్వహణ, యాప్లో డీటెయిల్స్ నమోదు చేసే ప్రక్రియలను వివరించారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలో పేరెంట్స్ కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చి సామాజిక తనిఖీల పట్ల అవగాహన కల్పించాలని ఎంఈఓ చెప్పారు. కార్యక్రమంలో డైట్ కళాశాల లెక్చరర్, తెనాలి పరిశీలకులు పి. పోలేసు, కొల్లిపర యోగేశ్వరరావు, తెనాలి, కొల్లిపర మండల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలి

గుంటూరు, నరసరావుపేటలో స్పాట్ కేంద్రాల వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసనలు

తాడికొండ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ ఎన్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - తాడికొండ :మరో నాలుగు రోజుల్లో విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో ఉపాధ్యాయులపై అక్రమ సస్పెన్షన్లు తగవని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయుల అక్రమ సస్పెండ్‌కు నిరసనగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో స్పాట్ కేంద్రాల వద్ద ఫ్యాప్టో ఆద్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో నిరసన తెలిపారు. తాడికొండ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను కించపరచడం సస్పెన్షన్ చేయడంతో పాటు మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యా శాఖలో లోపాలకు బాధ్యులు ఎవరో గుర్తించకుండా ఉపాధ్యాయులను శిక్షించడం సరికాదని పేర్కొన్నారు. సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం సాగిస్తామని అన్నారు. పాఠ్య పుస్తకాలు సరైన సమయంలో అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల అధికారులపై ఉపాధ్యాయులపై ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి ఆదిలక్ష్మి, ఎం కళాధర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు సిహెచ్ షకీలా బేగం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు: మరో నాలుగు రోజుల్లో విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో ఉపాధ్యాయులపై అక్రమ సస్పెన్షన్లు తగవని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ యం.కళాధర్ అన్నారు. మన్యం జిల్లాతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి పాఠశాలల సందర్శన పేరుతో ఉపాధ్యాయులపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, సస్పెన్షన్ చేయటాన్ని నిరశిస్తూ రెండ్రోజుల ఆందోళనల్లో భాగంగా మంగళవారం గుంటూరులోని స్పాట్ కేంద్రం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఛైర్మన్ కళాధర్ మాట్లాడుతూ బూట్లు, యూనిఫాం, వర్క్‌బుక్ పేరుతో ఉపాధ్యాయుల సస్పెషన్లు చేస్తూ వేధింపులకు గురి చేయటం తగదన్నారు. తక్షణమే అక్రమ సస్పెన్షన్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో నాయకులు బసవలింగారావు, నరసింహా రావు, వేళాంగిణిరాజు, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల్ని పిల్లల ముందే కించపరుస్తూ, దోషులుగా మాట్లాడుతూ ఏ విధమైన సంజాయిషీ లేకుండా ఇంక్రిమెంట్లు కట్ చేయటం దుర్మార్గమన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యావ్యవస్థ ప్రతిష్ట దిగజారుతుందన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బి.ఆదిలక్ష్మి, ఎండి.ఖాలిద్, గ్యారా మోహనరావు, మేకల సుబ్బారావు ప్రసంగించారు.

ప్రజాశక్తి - నరసరావుపేట :పాఠశాలల పర్యవేక్షణ సందర్భంగా పాఠశాలల రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరి హేయమని ఫ్యాప్టో నాయకులు యు రాజశేఖర్,యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్ సుందరరావు విమర్శించారు. ఈ మేరకు ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తీరును నిరసిస్తూ వినుకొండ రోడ్డు లోని పదవ తరగతి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉపాధ్యాయులను విద్యార్థులు మరియు మీడియా ఎదుటే కించపరుస్తూ మాట్లాడడం ఆ స్థాయి వ్యక్తికి తగద న్నారు. ఉపాద్యాయులను సమాజంలో దోషులుగా చిత్రీకరిస్తూ సస్పెండ్ చేయడంతో ఉపాధ్యాయ వర్గాల్లో ఒత్తిడి, భయాందోళనలకు గురి చేస్తు న్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు జరిగే ఈ ఉద్యమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.ఆంజనేయులు, ఏపీటీఎఫ్ ఉపాద్యాయులు వెంకటరెడ్డి,ఆర్.యు.పి.పిఓబయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు:మండలంలోని వట్టిచెరుకూరు మండల పరిధి ఇంజనంపాడు జడ్‌పిహెచ్ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, హెచ్ఎం కళ్యాణి జయలూక్, నాగమల్లేశ్వరరావు, సామ్రాజ్యం, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

తాడికొండలో నిరసనలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు

గుంటూరులో నిరసన

నరసరావుపేటలో నిరసన

నాజ్ సెంటర్ నుండి బస్టాండ్‌కు బిటి రోడ్డు

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు నగరంలో ఏళ్ల తరబడి పెండింగ్ సమస్యలకు పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా, డిప్యూటీ మేయర్ షేక్.సజిలాతో కలిసి నాజ్ సెంటర్ నుండి బస్ స్టాండ్ వరకు రూ.1.09 కోట్ల అంచనాలతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పాలకవర్గం ఎన్నికైన నాటి నుండి సుమారు రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నాజ్ సెంటర్ నుండి బస్ స్టాండ్ వరకు ఉన్న రోడ్డు నగరంలో అత్యంత ప్రాధాన్యత కలిగినదని, డ్రెన్ టు డ్రెన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలోకార్పొరేటర్లు యాట్ల రవి, పోతురాజు సమత, నగరపాలక సంస్థ ఈ.ఈ. కోటేశ్వరరావు, డి.ఈ.ఈ. శ్రీనివాసరెడ్డి, ఏ.ఈ. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను రాయితీకి 5 రోజులే గడువు..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్ను పై 5 శాతం రాయితీకి 5 రోజులే గడువు ఉందని, కావున పన్ను చెల్లింపుదారులు ముందస్తు పన్నులు చెల్లించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో కోరారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా సెలవు రోజుల్లోనూ క్యాష్ కౌంటర్లు పని చేస్తాయన్నారు.

చరణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నవభారత్ నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్లో 9వ తరగతి చదువుతున్న చరణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం పాఠశాల వద్దకు చేరుకొని చరణ్ తల్లిదండ్రులను పరామర్శించారు. యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడి, కారణాలను తెలుసుకున్నారు. అనారోగ్యం వల్ల, అర్ధరాత్రి కిటికీలో నుండి విద్యార్థి కిందపడి చనిపోయినట్లు యాజమాన్యం చెబుతుందని అయితే, దీనికి యాజమాన్య నిర్లక్షమే కారణమన్నారు. చరణ్ మృతికి యజామాన్యమే బాధ్యత వహించాలన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని, కానీ ఇక్కడ కనీసం కిటికీకి గ్రిల్ కూడా లేదన్నారు. గ్రిల్ ఉంటే విద్యార్థి మృతి చెందే వాడు కాదని నాయకులు తెలిపారు. కార్పొరేట్ యాజమాన్యాలకు ఫీజులపై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు రక్షణ కల్పించటంపై లేదని విమర్శించారు. తక్షణమే మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.పద్మ, షేక్.సమీర్, జిల్లా నాయకులు ప్రశాంతి, శశి ఉదయ్ పాల్గొన్నారు.

యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భూమిని ఆరోగ్యంగా ఉంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

పంటలు పండించే భూములను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సంగండైరీ సీడ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ అన్నారు. వడ్లమూడి, విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో 'పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ వాల్యూ అడిషన్ ఆఫ్ ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్' అనే అంశంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడిని సాధించాలంటే నేలలో సేంద్రీయ కర్బన పదార్థం ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే పండిన పంటలు రుచికరంగా ఉండటంతో పాటు వాటిని ఎక్కువ రోజులు నిల్వ చేయవచ్చన్నారు. నాబార్డ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఆర్ మూర్తి మాట్లాడుతూ రైతులకోసం ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ విజయవంతమైతే 'నాబ్ విజ్ఞాన్' పేరుతో ఇక్కడే ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ శరత్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ శిక్షణలో మాట్లాడుతున్న ఆలపాటి సత్యనారాయణ

జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో సిఎస్ఇ డేటా సైన్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో జర్మనీకి చెందిన ఆల్గోరెండ్ ఫౌండేషన్ అనే బ్లాక్‌చైన్ ప్రాధాన్య కంపెనీ నిర్వహించిన హ్యాకథాన్‌లో ప్రధమ స్థానంలో నిలిచి రూ.1.80లక్షల నగదు బహుమతి పొందారని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. అంతేకాకుండా మే 24న న్యూయార్క్ నగరంలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అర్హత సాధించారని అన్నారు. గెలుపొందిన కళాశాల విద్యార్థులు జె.రవిచరణ్, బి.పవన్‌కుమార్, జె.మాధవ్‌ను ఛైర్మన్ అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, విభాగాధిపతి డాక్టర్ బి.బానుప్రకాష్ అధ్యాపకులున్నారు.

గెలుపొందిన విద్యార్థులతో ఛైర్మన్ కోయ సుబ్బారావు, తదితరులు

నిబద్ధతకు నిదర్శనం చిట్టిపోతు హరిబాబు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ డివిజన్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని ప్రొఫెసర్ ఎం.వి.ఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ యు.పి స్కూల్ వ్యవస్థాపకులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్ చిట్టిపోతు హరిబాబు రెండవ వర్ధంతి సభ మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఎల్.ఎస్.భారవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత హరిబాబు చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్, హైకోర్టు న్యాయవాది మానుకొండ ఉపేంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపేంద్ర మాట్లాడుతూ పట్టుదల, నిబద్ధత, కార్యదీక్షకు నిలువెత్తు నిదర్శనం హరిబాబు అని, వారి ఆశయాలను సాధించాలంటే పిల్లలు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని, లక్ష్యాలను ఎంచుకుని పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ హరిబాబు కృషి వల్లే స్కూలు ఈ స్థాయికి అభివృద్ధి చెందిందని, దానిని నిలబెట్టుకునేందుకు బాధ్యతతో కృషి చేస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యాన్ని మరింత పట్టుదలతో కొనసాగిస్తా మన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.దివ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న న్యాయవాది ఎం ఉపేంద్ర

రమేష్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా మైట్రాక్లిప్ చికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారిగా రమేష్ హాస్పిటల్స్‌లో 'మైట్రా క్లిప్' చికిత్సను విజయవం తంగా నిర్వహించినట్లు రమేష్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగశ్రీ హరిత తెలిపారు. మంగళ వారం గుంటూరులోని హాస్పిటల్‌లో నిర్వహించి విలేకరుల సమావేశంలో ఆపరేషన్ వివరాలను వెల్లడించాఉ. 78 సంవత్సరముల వయస్సు ఉన్న రోగి ఆయాసం, నిస్సత్తువ లక్షణాలతో మంచానికే పరిమితమైన స్థితిలో రమేష్ హాస్పిటల్స్‌కి తీసుకొచ్చారన్నారు. గతంలో క్యాన్సర్ చికిత్స, గుండె రక్తనాళాలకు స్టెంట్, యాంజియోప్లాస్టీ వంటి వైద్య చరిత్ర కలిగిన ఆ రోగికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కవాటమైన మైట్రల్ వాల్వ్ లీక్ అవుతున్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. ఈ మధ్యకాలంలో వచ్చిన నూతన అత్యాధునిక వైద్య విధానమైన ఎటువంటి కోత, గాటు లేకుండా యాంజియోగ్రామ్ పద్ధతిలో ఇన్వేజివ్ విధానంలో నిర్వహించే 'మైట్రా క్లిప్' వైద్య చికిత్స మైట్రల్ వాల్వ్ లీక్ రోగులకు సాంత్వన కలిగిస్తుందని డాక్టర్ నాగశ్రీ హరిత తెలియజేశారు. ఈ రోగికి ఆదివారం రాష్ట్రంలో మొదటిసారిగా విజయవంతంగా సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దగ్గుబాటి రమేష్ ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించామని తెలిపారు. అమెరికా, యూరోపియన్ దేశాల్లో దేశాలలో గత 2 ఏళ్లుగా ఈ వైద్య చికిత్సను చేస్తున్నారని, భారత దేశంలో కూడా అతికొద్ది సెంటర్లలో మాత్రమే అందుబాటులో ఉందన్నారు. రోగికి వాల్వ్ లీకేజీ గణనీయంగా తగ్గి, డిశ్చార్జ్‌కు సిద్దంగా వున్నారన్నారు. ఈ చికిత్సలో కార్డియాక్ ఎనస్థటిస్ట్ డాక్టర్ బికాస్ సాహు, సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ జయరామ్ పాయ్ పాల్గొన్నారని తెలియచేశారు. అధునాతన వైద్య విధానాలను అంది పుచ్చుకోవడంలో రమేష్ హాస్పిటల్స్ ఎప్పుడు ముందంజలోనే వుంటుందని చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ నాగశ్రీ హరిత వైద్యబందాన్ని అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు